# Best harvesting practice designed by Siva Rama Raju V V MLA of UNDI.

ఇంకుడు గుంతలు - .....

ఉండి నియోజకవర్గంలో నల్లరేగడి నేల ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం 4 అడుగులు లోతు త్రవ్వి "ఇంకుడు గుంతలు" నిర్మాణం చేయటంవల్ల నీరు భూమిలోనికి ఇంకదు. కాబట్టి ఉండినియోజకవర్గంలో వినూత్న ప్రయత్నంగా 4 నుండి 12 అడుగుల లోతు ఇసుక తగిలే వరకు గుంతను త్రవ్వి పైన 1.50 డయామీటర్ (3 అడుగుల వ్యాసంతో) నిర్మాణం చేపడుతున్నాము.

దీనికి 1 గంట సమయము పడుతుంది మరియు 800 రూపాయలు ఖర్చు అవుతుంది.

ఈ ఇంకుడుగుంతల నిర్మాణ సమయంలో అడుగు భాగాన ఇటుకల ముక్కల రద్దు వేసి వాటిపైన చిన్న కంకరరాళ్లు, వాటిపైన కొబ్బరి పీచు వేసి వరను ఏర్పాటుచేసి వర్షపు నీటిని మరియు వాడకపు నీటిని " ఇంకుడు గుంతలకు " వెళ్ళే విధంగా వినూత్న ప్రయత్నం చేస్తున్నాము. దీనికి శ్రీయుత జిల్లా కలెక్టర్ వారు కూడా ఆమోదం తెలిపారు..............

ఇంటి దగ్గర ఉన్న నీటిని ఇంకుడు గుంతలకు మళ్ళిద్దాం, ప్రతీ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మిద్దాం..........

# ఇలా తవ్వితే ఇంకుడుగుంతల ఖర్చు తక్కువ

## మోడల్‌ను ప్రభుత్వానికి పంపించా: ఎమ్మెల్యే శివ

**ఉండి:** ఉండి నియోజకవర్గంలో త్వరలో ఇంకుడు గుంతలను తవ్వే కార్యక్రమాన్ని త్వరలో చేయనున్నట్లు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు తెలిపారు. శుక్రవారం అందుకు సంబంధించిన వివరాలను అందించారు. ఒకటిన్నర అడుగుల బోర్ పరికరంను తీసుకుని సుమారుగా 10 నుంచి 15 అడుగుల వరకు బోర్‌ను తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం నల్లరేగడి కావడం తో ఇంకా తక్కువ అడుగుల పట్టవచ్చునన్నారు. ఈవిధంగా తీసి ఇటుకల ముక్కలను, నల్ల కంకర, ఇసుకను వేయడం జరుగతుందని తెలిపారు. దాంట్లోకి వాడిన నీరు వెళ్ళేవిధంగా చేసుకోవచ్చునన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. ఇంకుడు గుంతకు సుమారుగా రు.2,100లు ఖర్చు అవుతుందని తెలిపారు. అయితే ఈవిధంగా చేయడం వలన రు.800ల మాత్రమే ఖర్చు అవుతుందని ఆయన వెల్లడించారు. దీంతో ఎంతో ఆదా అవుతుందని ఎమ్మెల్యే శివ వెల్లడించారు. ప్రభుత్వం నుంచి వివరాలు వచ్చిన వెంటనే ఇంకుడుగుంటలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



ఇంకుడు గుంత మోడల్



కేవీకేలో ఇంకుడుగుంత తవ్వుతున్న ఎమ్మెల్యే శివరామరాజు



వెలివర్రులో..



విస్సాకోడేరులో...

# భూగర్భ జలాలను వృద్ధి చేయండి

సుజలాం... సుఫలాం

**ఎన్నార్పీ అగ్రహారం(ఉండి), న్యూస్‌టుడే:** భూగర్భ జలాలను వృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు కోరారు. ఎన్నార్పీ అగ్రహారంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఇంకుడు గుంతల తవ్వకం పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే శివరామరాజు పలుగు పట్టగా ఏఎంసీ ఛైర్మన్ పార పట్టి మట్టిని బయటకు తీశారు. కేవీకేలో మూడు చోట్ల ఇంకుడుగుంతలు, ఒకచోట పంట కుంటను ఏర్పాటుచేస్తుండటం అభినందనీయమన్నారు. కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ దండు జగన్నాథరాజు మాట్లాడుతూ నీటిని ఆదా చేసి భవిష్యత్తు తరాలకు మేలు చేద్దామని పిలుపునిచ్చారు. సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్, ఎంపీపీ దలియ లక్ష్మి, నాయకులు ముదునూరి కృష్ణంరాజు, తాళ్లూరి విజయరత్నం, కరిమెరక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**వెలివర్రు(ఉండి), న్యూస్‌టుడే:** ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టినప్పుడే జగతికి మేలు జరుగుతుందని సర్పంచి సానబోయిన దుర్గారావు పేర్కొన్నారు. వెలివర్రులోని ముక్కువాని చెరువు అంగన్‌వాడీ కేంద్రానికి సమీపంలోని మంచినీటి బావికి ఆనుకుని, ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల తవ్వకం పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. క్షేత్ర సహాయకుడు పెచ్చెటి శ్రీను, గండికోట గొల్లమ్మ, నక్కా శ్రీను, కుడిపూడి లక్ష్మి, సానబోయిన నాగమణి, కరారి వెంకటేశులు, కరారి పెద్దింట్లు తదితరులు ఇంకుడుగుంతల తవ్వకం పనిలో శ్రమించారు.

**విస్సాకోడేరు, గొరగనమూడి, వేంద్ర(పాలకోడేరు), న్యూస్‌టుడే:** ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటుకు చర్యలు చేపట్టామని సర్పంచి పెన్మెత్స శ్రీనివాసరాజు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో సుజలాం.. సుఫలాం కార్యక్రమాన్ని శుక్రవారం విస్సాకోడేరులో చేపట్టారు. ఉప సర్పంచి బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 'ఈనాడు' ఆధ్వర్యంలో శాసనసభ్యుడు శివరామరాజు ఆదేశాల మేరకు గ్రామంలోని 14 వార్డుల్లో సుమారు 300 ఇంకుడు గుంతల తవ్వకానికి ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. గ్రామంలోని ప్రధాన ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. ఈ గుంతలో రాళ్లు వేశారు. ఉప సర్పంచి బొల్లా శ్రీనివాసరాజు, తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు బీహెచ్ రామరాజు, మాజీ సర్పంచి బొర్రా కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.జార్జిప్రసాదు, కె.రాజేష్‌కుమార్, కె.సారధి, పల్లయ్య, కురచ శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

**గొరగనమూడిలో..** గొరగనమూడి పశువుల ఆస్పత్రి ప్రాంగణంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సుజలాం.. సుఫలాం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పశువుల ఆస్పత్రి ఈశాన్య భాగంలో ఇంకుడు తవ్వకంలో మండల సర్పంచుల సంఘం కార్యదర్శి సీహెచ్ వీవీ పాపారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐకేపీ మహిళలు పి.నాగలక్ష్మి, పి.సునీల, వి.శ్రీకళ, ఎం.సూర్యకుమారి, మహంకాళీ, పి.రాంబాబు,ఎం.మోషి, సీహెచ్.దత్తు, వి.బాలజీ, కె.విజయ, టీ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**వేంద్రలో..** వేంద్రలోని తాగునీటి చెరువు ప్రాంతంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సుజలాం.. సుఫలాం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచి విపర్తి స్వర్ణ, పంచాయతీ కార్యదర్శి జి.నారాయణరావు పాల్గొని ఇంకుడు గుంతలో రాళ్లను వేశారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఎఫ్ఏ రమణ, మట్టా కర్నేల్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**అజ్జమూరు(ఆకివీడు), న్యూస్‌టుడే:** ఇంకుడు గుంతల ఏర్పాటు విషయంలో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని సర్పంచి బచ్చు సరళకుమారి పేర్కొన్నారు. శుక్రవారం అజ్జమూరుగర్వులో ఇంకుడు గుంత తవ్వారు. సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో ఇంకుడు గుంతలు తవ్వేందుకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. వృథా అవుతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కృష్ణారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.







